## వర్షాకాలంలో భువనగిరికి సిబ్బంది కొరత..

**విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్యంపై కౌన్సిల్‌లో పూజిత జహంగీర్ గళం**

**35 వార్డుల్లో సమస్యల పరిష్కారానికి సిబ్బంది సరిపోవడం లేదని ఆందోళన**

**వెంటనే అదనపు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్**



**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్:** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భువనగిరి పట్టణంలో విద్యుత్, తాగునీటి సరఫరా, పారిశుధ్య సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ప్రస్తుతం ఉన్న సిబ్బందితో ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం సాధ్యం కావడం లేదని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించారు. ప్రజల నుంచి ప్రతిరోజూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని, అత్యవసరంగా అన్ని విభాగాల్లో సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ విభాగంలో భువనగిరి పట్టణ పరిధిలో సుమారు 6 వేల నుంచి 9 వేల వరకు స్ట్రీట్‌లైట్ పోల్స్, 280 మాన్యువల్ ఆన్–ఆఫ్ స్విచ్‌లు, 100 ఆటోమేటిక్ ఆన్–ఆఫ్ వ్యవస్థలు ఉన్నాయని తెలిపారు. ఒక స్ట్రీట్‌లైట్ మరమ్మతు చేయాలంటే పోల్ ఎక్కే వ్యక్తి, నిచ్చెన పట్టుకునే వ్యక్తి, ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ సరఫరా నిలిపే వ్యక్తి ఇలా కనీసం ముగ్గురు అవసరమవుతారని వివరించారు. దీంతో ఒక్క బృందం రోజుకు పరిమిత సంఖ్యలో మాత్రమే సమస్యలను పరిష్కరించగలుగుతోందన్నారు. అక్టోబర్–2024లో ఆరుగురు టెక్నికల్ సిబ్బంది పనిచేసేవారని, ప్రస్తుతం పరిస్థితులకు అనుగుణంగా కనీసం 12 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. తాగునీటి సరఫరా విభాగంలో గతంలో తొమ్మిది మంది సిబ్బంది ఉండగా ప్రస్తుతం నలుగురే పనిచేస్తున్నారని, అందులో ఇద్దరు మేస్త్రీలు, ఇద్దరు వర్కర్లు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. 35 వార్డుల్లో ప్రధాన పైప్‌లైన్ లీకేజీలు, పైపులు పగిలిపోవడం, తాగునీటి సరఫరా అంతరాయాలు వంటి సమస్యలు వర్షాకాలంలో మరింత ఎక్కువగా ఎదురవుతున్నాయని, ఈ నలుగురు సిబ్బందితో వాటిని పరిష్కరించడం అసాధ్యమని చెప్పారు. కనీసం తొమ్మిది మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. పారిశుధ్య విభాగంలోనూ వర్షాల కారణంగా మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోవడం, చెత్త నిల్వలు పెరగడం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించి కాలువల శుభ్రపరిచే పనులను నిరంతరం నిర్వహించాలని సూచించారు. ప్రజలకు నిరంతర విద్యుత్, తాగునీటి సరఫరా, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని పేర్కొన్న బర్రె పూజిత జహంగీర్, వర్షాకాల అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలకు వెంటనే ఆదేశాలు జారీ చేసి అదనపు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలి

**: జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి**




**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి ప్రతినిధి జంగిటి రవీందర్ :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి అంజి రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి తో ఆగస్టు 10 న జరిగే జైల్ భరో కార్యక్రమం జయప్రదం చేయండి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య**



**మన తొలి వెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి సిహెచ్ రాజు :** యాచారం మండల పరిధిలోని తమ్మాలోని గూడా గ్రామంలో సీనియర్ నాయకులు ఎస్ జంగారెడ్డి‾ూ×ూఔఖ మాజీ మండల అధ్యక్షులు కె జంగయ్య తో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా పి. అంజయ్య మాట్లాడుతూ. క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10 న కలెక్టర్ వద్ద జరిగే జైల్ భరో కార్యక్రమం జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి కార్మిక, రైతు, చట్టాలను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పి ప్రయత్నం చాలా వేగంగా చేస్తుందని ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న దేశ స్వతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతుంది అని అన్నారు ఎర్ర జండాతో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే విదంగా మార్పులు చేసింది 2 సార్లు ఫొటో విధానం వచ్చింది చట్టానికి వున్నా మహాత్మ గాంధీ పేరు తీసివేసి జిరామ్ + 2026 చట్టం తెచ్చింది కరువులో కూలీలకు పని లేకుండా చేసి కూలీల నోట్లో మట్టి కొడుతుందని పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి బ్రిటిష్ కాలం నాటి కన్నా ముందు కార్మికులకు అండగా వున్నా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోర్డులు తెచ్చింది కార్మికులకు హక్కులు లేకుండా చేస్తుంది కార్మికులకు కనీస వేతన 26000 జీతం అమలు చెయడం లేదని .నూతన వ్యవసాయ చట్టాన్ని తీసుక వచ్చి కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పి తన భూములో తానే కూలి పనిచేసుకునే పరిస్థితి తెస్తుంది రైతుకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు చట్టాల రక్షణ కోసం ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి. లింగం, సత్తయ్య, వెంకటయ్య, రమాదేవి, సత్తమ్మ, రజిని, పాపయ్య, పోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

మన , మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొన సాగించలేరనీవిద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల రాఘవేందర్ ముదిరాజ్ అన్నారు. బీజేవైఎం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఫీజు బకాయి, బీజేపీ లడాయి కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ పిలుపు మేరకు మహేశ్వరం ఫీజు రియంబర్స్మెంట్, బీజేవైఎం కన్వీనర్ ప్రమోద్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్. ఎన్ రెడ్డి నగర్ లోని టీ.కే.ఆర్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కాలేజ్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం నాయకులు పవన్, విజయ్, మనీష్, రవితేజ, జీడి పవన్, బన్నీ, సాయి, సాత్విక్, ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ ప్రవీణ్ , మీర్ పేట్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహా , ప్రవీణ్ , నవీన్ , ప్రశాంత్ , శ్రీనివాస్ రెడ్డి, రమేష్ , మనీష్ అఘోత్రి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై యువత అవగాహన పెంచుకోవాలి

**: ఎన్ఎస్ఎస్ ఆంధ్ర తెలంగాణ రీజనల్ డైరెక్టర్ ఆర్. సైదా నాయక్**




**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** నేటి యువత హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన పెంచుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎన్ ఎస్ ఎస్ రీజినల్ డైరెక్టర్ ఆర్.సైదానాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 ఆధ్వర్యంలో వన్ డే రెడ్ రిబ్బన్ క్లబ్ పీర్ లీడర్స్ కన్వెన్షన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తగు జాగ్రత్తలు పాటించకపోతే హెచ్ఐవి ఎవరికైనా సోకవచ్చు మనలో చాలామందికి తమ హెచ్ఐవి పరిస్థితి తెలియదు అన్నారు. సకాలంలో హెచ్ఐవి పరీక్షలు చేసుకుని ఉన్నది లేదని తెలుసుకుంటే ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించవచ్చు అన్నారు. మహాత్మా గాంధీ ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు విధాలుగా మాత్రమే సోకుతుందని అవి హెచ్ఐవి సోకిన వ్యక్తులతో కండోమ్ లేకుండా సెక్సో పాల్గొనడం, కలుషితమైన సూదులు, సిరంజీలు వాడడం, కలుషితమైన రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వస్తుందన్నారు. టీబి నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ హెచ్ఐవి పాజిటివ్ అయితే క్షయ టీబి వచ్చే అవకాశం ఉందన్నారు. మోటివేషన్ స్పీకర్ భవాని మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన ప్రతి వారు ఎన్నార్టీ మందులు వెంటనే ప్రారంభించి క్రమం తప్పకుండా వాడాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలు పట్టకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ గంజి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కనుక బాలరాజు, తోటకూరి రామకృష్ణ, ఎండి. అతార్ ఫరీన్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ సేవలు చిరస్మరణీయం: ఎస్పీ జానకి



**మన తొలివెలుగు, ఉమ్మడి ?మహబూబ్‌నగర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా, ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటిచెప్పి తన యావజ్జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి కొనియాడారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఆవశ్యకతను దేశవిదేశాల్లో చాటుతూ, ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పోలీసు సిబ్బంది ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణారెడ్డి, ఏఓ రుక్మిణి భాయ్, ఆర్ఐ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు బాలికలు అప్రమత్తంగా ఉండాలి

**భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన**



**మన తొలివెలుగు భువనగిరి రూరల్ ప్రతినిధి కే .నాగమణి (6 జూలై 2026)** :మహిళలు,బాలికలు భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని భరోసా సెంటర్ ఎస్ఐ సంధ్య సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం భువనగిరిలోని టైమ్స్ జూనియర్ కళాశాలలో మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధం, గృహహింస నివారణ, మహిళల రక్షణ చట్టాలపై విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. వేధింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో భరోసా సెంటర్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు కృషి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (06 ఆగస్ట్ 2026) :**సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు మర్రి శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, కాలనీల్లో గుంతల పూడ్చి వేత కార్యక్రమాలను లక్ష్మారెడ్డి పరిశీలించారు. మర్రి శశాంక్ రెడ్డి తన సొంత నిధులతో 100 స్వీట్స్ లైట్లు ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. మర్రి శశాంక్ రెడ్డి వీధి దీపాలు ఏర్పాటు రోడ్ల మరమ్మతులు స్వచ్ఛందంగా చేయటం అభినందనీయమన్నారు. సేవకుడే నాయకుడు అనే సిద్ధాంతాన్ని అందరూ ఆచరించాలని కిచ్చెన్నగారు కోరారు. ఈ సందర్భంగా సప్తగిరి, వైకుంఠపురం కాలనీవాసులు పలు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, పల్లపు సుభాన్ సహా డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసీ కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఆషాడ మాస బోనాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ 62 డివిజన్ లో ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విచ్చేసి బాలాపూర్ నల్ల పోచమ్మ, మహంకాళి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో సుఖ శాంతుల తోని రాష్ట్ర పండుగను జరుపుకోవాలని తెలిపారు. అమ్మవారు దయవుంచి వర్షాలు సమృద్ధిగా పడేలా చూడాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదర్ గూల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, బంగారి అశోక్, కార్పొరేటర్లు బాలు నాయక్, ఎర్ర జైహింద్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ క్యారంగారి శ్రీధర్, వల్లపు సుభాన్ యాదవ్ ,వంగేటి మధుసూదన్ రెడ్డి, చింతకింది భాను ప్రసాద్, రాఘవేందర్, మాజీ డైరెక్టర్ రావుల లింగం మేకల మహేందర్, కాంటెస్టెడ్ ఎంపీటీసీ గుండోజి వెంకటాచారి , గొరిగే శ్రీశైలం, గుండ్ల కొమరయ్య, వరికుప్పల సురేష్ రాజ్, , జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బామ్, చింతపట్ల పవన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి , చలపతి రెడ్డి, కొండ శ్రీధర్ రెడ్డి, రాజేష్ ఠాకూర్, రామచందర్ ,మాధురి శ్రీనివాస్, ఆనంద్, గిరి తదితరులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి, స్కూల్ లీడర్ ఎన్నికలు



**మన తొలివెలుగు,** ?మహబూబ్ నగర్ బ్యూరో యన్ హరీష్: స్థానిక శ్రీ వివేకానంద విద్యా నికేతన్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు, స్కూల్ లీడర్ ఎన్నికలు ఘనంగా జరిగాయి. పాఠశాల చైర్మన్ జి. శ్యామ్ సుందరాచారి, కరస్పాండెంట్ జి. ప్రియాంక, ప్రిన్సిపల్ వై. మల్లేష్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో ఐదో తరగతి విద్యార్థిని జి. నక్షత్ర స్కూల్ ఫస్ట్ లీడర్గా, గోవర్ధన్ సెకండ్ లీడర్గా ఎన్నికయ్యారు. విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు.

